శ్రీయుత గౌరవనీయులగు తెలంగాణా విద్యుత్ నియంత్రణ మండలి చేర్మెన్ గారి-

అయ్యా,

విషయము:- ఎల్లారెడ్డి పేట శివారులో లక్ష్మీ దేవి కేశవ పెరుమాండ్ల గుట్ట దగ్గర గల ఒక (ట్రాన్స్‌ఫార్మర్ అక్రమ కనెక్షన్ ద్వారా గత సంవత్సరము నుండి బండ రాళ్ళు కటింగ్ చేయడానికి ఉపయోగపడుతున్నది గాని సెస్ సిబ్బంది చూసి చూడనట్లు ఉండడం. సెస్సుకు నష్టము జరుగుచున్న దాని గురించి:-

పై విషయము పురస్కరించుకొని ఎల్లారెడ్డి పేట శివారులో లక్ష్మీదేవి కేశవ పెరుమాండ్ల గుట్ట దగ్గర గల ఒక (ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎలాంటి అనుమతి లేకుండా (ట్రాన్స్‌ఫార్మరుకు ఈ రకంగా కనెక్షన్ పెట్టుకొని కొంతకాలంగా బండలు కటింగ్ చేసే యంత్రాలు వాడుకుంటూ కటింగ్ రాళ్ళు అమ్ముచున్నారు అయినప్పటికి ఎల్లారెడ్డి పేట స్థానిక లైన్‌మెన్ మరియు సెస్ ఇన్స్‌పెక్టరు మామూళ్ళు తీసుకొని చూసి చూడనట్లు ప్రవర్తించుచున్నారు ఇట్టి విషయము కొద్దిరోజుల క్రితం పేపరులో ప్రకటన వచ్చిన సందర్భములో సెస్ అధికారులు తగిన నిర్ణయము తీసుకోకుండా అనామకంగా తీసుకున్నారు నామమాత్రము తెలియదు ఆ తరువాత మాకెందుకని విజిలెన్స్ వారి ద్వారా ఏ పద్ధతి ప్రకారము వారి ఇష్టానుసారము గా 1730 రూపాయలు జరిమానా వేసినారు అది ఏ విధముగా జరుగుచున్నది. ఇట్టి విషయము పేపరు వేసినారు పనిముగింపు అనే విధముగా ఉన్న సెస్ ఇన్స్‌పెక్టరు ఎందుకు భయపడుతున్నారు కూడ లైన్‌మెన్ గా ఉన్న చేర్మెన్ మరియు డైరెక్టరు ల మద్దతు లో వచ్చేవరకు తమ తప్పు లేదు. దీనికి అండగా చేర్మెన్ తీసుకోలేదు కావున ఇలాంటి తప్పిదాలు ఉన్నదా మరి వారు. ఎందుచేత తీసుకోలేదు దయచేసి ఉన్న ఉన్నట్లు పరిశీలించి వినియోగదారులకు న్యాయము చేయగలరని అక్రమ ఉద్యోగులు తప్పు చేసిన వారు పట్టించుకోరు అనేక విధముగా తక్కువ మందికి చాల ఉన్నాయి ఈ పరిస్థితిలో దయచేసి చట్టపరమైన చర్య తీసుకోగలరని. విజ్ఞప్తి.

ఇట్లు.

జి. దేవయ్య B.K.S.

P. No. 9912981692

# అక్రమ విద్యుత్ కనెక్షన్ కట్



సిరిసిల్ల, జనవరి 17 (తెలుగుప్రభ): ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులో గల ఓ ట్రాన్సఫార్మార్‌కు యాధేచ్ఛగా అక్రమ విద్యుత్ వినియోగించు కుంటూ గత కొంత కాలంగా బండరాళ్లు పేల్చడం కోసం విని యోగిస్తున్న విద్యుత్ సామాగ్రిని సెస్ అధి కారులు స్వాధీనం చేసుకున్నారు. అటు వైపు నుండి ప్రతిరోజూ అక్రమ విద్యుత్ కనె క్షన్ సుమారు ఆరు నెలల నుండి నడుస్తుం డగా కొంతమంది గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సెస్ అధికారులు దాడి చేసి స్వాధీనం చేసుకున్నారు. బండరాళ్ళను పేల్చడం కోసం అక్రమ విద్యుత్ కనెక్షన్ వినియోగిస్తున్నట్లు తెలిసింది. సెస్ అధికారులు అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న చోటకు వెళ్లే సరికి అక్రమ విద్యుత్ వినియోగదారులు లేరని తెలిసింది. ఎంతటి వారి నైన వదిలి పెట్టమని సెస్ ఏఈ పృథ్వీదర్ గౌడ్ అక్రమ విద్యుత్ కనెక్షన్‌కు వినియోగి స్తున్న వీరు ఎంత పెద్ద స్థాయిలో ఉన్న వదిలి పెట్టె ప్రసక్తి లేదని తెలిపారు.

చురకలు

# అక్రమంగా విద్యుత్ వాడకం...చోద్యం చూస్తున్న సెస్ అధికారులు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జనవరి 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లక్ష్మి కేశవ పెరుమండ్ల గుట్ట దగ్గర గల ఓ విద్యుత్ ట్రాన్స పార్మార్‌కు యాదేచ్ఛగా అక్రమ విద్యుత్ వినియోగించు కుంటూ ఓ వ్యక్తి గత కొంతకాలంగా బండరాళ్లు పేల్చడం కోసం వినియోగిస్తున్నాడు.అతని వద్ద లంచం తీసుకుంటున్న స్థానిక విద్యుత్ సిబ్బంది సెస్ అధికారులు అటువైపు చూసి కూడా చూడనట్లు వ్యవహరి స్తున్నారనే ఆరోపనలున్నాయి. ప్రతిరోజూ ఇట్టి అక్రమ విద్యుత్ వాడకం సుమారు సంవత్సర కాలం నుండి యేదేచ్చగా నడుస్తుంది.ఈ తతంగం అంతా కూడా సెస్ సిబ్బంది కనుసన్నల్లో నడుస్తుందని జోరుగా ప్రచారం నడుస్తుంది.అక్రమ విద్యుత్ వాడకం వల్ల చుట్టూ పక్కల గల వ్యవసాయ బోర్‌మోటార్‌లకు లోడ్







అధికంగా పడడంతో తరచూ కాలిపోతు న్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఆక్రమ విద్యుత్ వాడకం వల్ల ఓక వైపు రైతులు మరో వైపు సెస్ సంస్థలక్షల్లో నష్టపోతుండగా ఆక్రమ విద్యుత్‌వాడాకాన్నిప్రోత్సహిస్తూ నెలనెల లంచం తీసుకుంటున్న సెస్‌అదికారులు ఆక్రమ విద్యుత్ వాడుకుంటున్న బండరాళ్ళ వ్యాపారి జేబులు నింపు కుంటున్నాడు,ఇప్పటికైనా సెస్ అధికారులు స్పందించి అక్రమ విద్యుత్ వాడాకాన్ని ప్రోత్సహిస్తూ లంచం తీసుకుంటున్న సెస్ సిబ్బందిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని ఆక్రమంగా విద్యుత్ వాడుతున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకొని ఆక్రమ కనెక్షన్ తొలగించాలని రైతులు కోరుతున్నారు.

**సెస్ ఏ ఈ పృథ్వీరాజ్ వివరణ**

బండరాళ్లను పేల్చడం కోసం ఓ వ్యక్తి అక్రమ విద్యుత్ వాడుతున్నట్టు తనకు కూడ తెలిసిందని సెస్ ఏ ఈ పృథ్వీరాజ్ వివరణ ఇచ్చారు.ఎంతటి వారినైనా వదిలిపెట్టము వారి వివరాలు తెలుసుకొని జరిమానా విధిస్తామన్నారు అంతేకాకుండా అక్రమంగా విద్యుత్తును వాడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అక్రమ విద్యుత్ కనెక్షన్ ను కట్ చేసి విద్యుత్ సామాగ్రిని స్వాధీనం చేసుకున్నట్లు సెస్ ఏ ఈ పృథ్వీరాజ్ తెలిపారు.